రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## బాల్య వివాహాల చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
బాల్య వివాహాల నివారణ చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి హెచ్చరించారు.బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జూలై మాసంలో నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా అనుబంధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ....జీవితంలో బాల్యం చాలా గొప్పదని,బాల్యం లేకుంటే ఎంతో కోల్పోయిన వారవుతారని అన్నారు.జిల్లాలో జూలై31 లోపు అధికారులు,పోలీసు, స్వచ్ఛంద సంస్థలు ,పిల్లల సంక్షేమ కమిటీ,చైల్డ్ లైన్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి బాల కార్మికులు లేకుండా కృషి చేయాలన్నారు.జిల్లాకు చెడ్డపేరు లేకుండా,చట్టానికి అనుకూలంగా సవాల్‌గా తీసుకొని తలెత్తుకొని పనిచేసేలా ముందుకు రావాలని ఆయన అన్నారు.పిల్లలకు మంచి జీవితాన్ని ఇస్తున్నప్పుడు కొన్ని సందర్భాల్లో కటువుగా వ్యవహరించవలసి ఉంటుందని,ఏదైనా సమస్యల సంబవించినప్పుడు జిల్లా యంత్రాంగం తరపున కచ్చితంగా మద్దతు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లల విషయంలో చైల్డ్ లైన్ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని చేయాలన్నారు.జూలై9న జరిగే సమావేశానికి గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిపై చదువులకు వెళ్లని విద్యార్థినీల జాబితాలో సేకరించాలని డీఈఓ ,డిడబ్ల్యూఓ కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు చట్టం పరిధిలో అందరూ పనిచేయాలని గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాల్సి వస్తుందని తెలిపారు.బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా సంబంధిత పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.బడిడు పిల్లందరు చదువును అభ్యసించే విధంగా పునరావాస కేంద్రాలకు తరలించి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఈవో రేణుక దేవి,బిడబ్ల్యూఓ లలిత కుమారి,డిఆర్ఓ అశోక్ కుమార్,కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రావు,డిఎంహెచ్ఓ పవన్ కుమార్,పిల్లల సంక్షేమ కమిటీ చైర్మన్ వెంకటేష్,అడిషనల్ ఎస్పీలు శ్రీనివాసరావు,మురళీధర్,పోలీస్ ఇన్స్‌పెక్టర్ దాసు,చైల్డ్ లైన్ ప్రతినిధులు శ్రీనివాస్,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం వికలాంగులు,వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ రూపొందించిన మాదకద్రవ్యాలతో మసి..వాటిని మానేస్తే జీవితం ఖుషీ,మాదకద్రెబ్బలతో జీవితం నరకం వద్దు వదునద మాదకద్రవ్యాల వాడకం నినాదాలతో రూపొందించిన మిషన్ పరివర్తన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

## ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 25,(ప్రభాతవార్త):**
విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతు ప్రమాదరకంగ మారాయి. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగ మారాయని సంబంధిత అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని నంద్యాతాండ వాసులు వాపోతున్నారు. గత వారం రోజుల కిందట తాండ పరిసరాలలో గల విద్యుత్ వైర్లు కిందజారి ప్రమాదకరంగ ఆయ్యాయి. దీంతో తాండా వాసులు విద్యుత్ అధికారులకు తెలిపారు. కాని విద్యుత్ అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదని తాండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైర్లు చేతుకందేంత ఎత్తులు ఉన్నాయని మనుషులు, పశువులు అక్కడి నుంచి వెలితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఈ విషయమై విద్యుత్ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా విద్యుత్ వైర్లు కిందకు జారిపడిన విషయం నాకు ఈ రోజే తెలిసింది. వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



కిందకు జారి పడిన విద్యుత్ వైర్లను చూపిస్తున్న నంద్యతాండా వాసులు

## పహాడీ దర్గా రాంప్ రోడ్డు నిర్మాణానికి రూ.14కోట్ల 25 లక్షలు నిధులు మంజూరు

**- హర్షం వ్యక్తం చేస్తున్న మైనార్టీలు, భక్తులు**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28, (ప్రభాతవార్త) :**
పహాడీ షరీఫ్‌లోని ప్రసిద్ద హజ్రత్ బాబా షర్ఫోద్దీన్ రహమతుల్లా దర్గాకు సీసీ రాంపు రోడ్డు నిర్మాణానికి అదనంగా 4 కోట్ల 65 లక్షల రూపాయలను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయించారు. ఇప్పటికే 9 కోట్ల 0 లక్షలు మంజూరు చేయించగా పనులు అసంపూర్తిగా ఉండటంతో దర్గా గుట్టపైకి వాహనాలు వెళ్లటానికి వీలుగా మంత్రి అదనంగా నిధులు మంజూరు చేయించారు. దాంతో మొత్తం 14 కోట్ల 25 లక్షల రూపాయల నిధులు దర్గా రోడ్డు గుట్టపై పార్కింగ్ తదితర సౌకర్యాల కల్పనకు ఈ నిధులు వినియోగించనున్నారు. ఈ మేరకు మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దర్గా అభివృద్ధికి 14 కోట్ల 25 లక్షల రూపాయలను విడుదల చేయించిన మంత్రికి జల్‌పల్లి మున్సిపల్ మైనార్టీలు, దర్గా కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇల్లు దాటి బయటకు వస్తున్న చిన్నారులు

**- చిన్నారుల సంరక్షణ మరుస్తున్న తల్లిదండ్రులు**
**- పోలీసులు అప్రమత్తంగా లేకపోతే అంతే సంగతి**
**- షాద్‌నగర్‌లో నిత్యం పోలీసుల వద్దకు వస్తున్న తప్పిపోతున్న చిన్నారులు**
**- తల్లిదండ్రుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**
**- తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలంటున్న నిపుణులు**

**షాద్‌నగర్, జూన్ 28, (ప్రభాతవార్త) :**
ఈ మధ్య కాలంలో చాలా చోట్ల చిన్నారులు ఆటల్లో పడి ఇల్లు విడిచి బయటకు వస్తున్నారు.... అనంతరం తమ ఇల్లును మరిచిపోయి వీధుల్లో ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. వారి తల్లిదండ్రులు పనిలో పడి చిన్నారులను మరిచిపోతుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. బిజీ బిజీ జీవితాలు, ఉరుకులు పరుగుల ఉద్యోగాలతో చిన్నారుల ఆలన పాలన సరిగ్గా పట్టించుకోవాల్సిన తల్లిదండ్రులు నేడు పూర్తిగా విఫలమవుతున్నారు. ఆ వివరాలు ఒక సారి పరిశీలిస్తే..




ఈ మధ్య కాలంలో ఎక్కువైపోయాయి.

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఈ మధ్య కాలంలో ఇలాంటి కేసులు ఎక్కువైపోతున్నాయి. ముఖ్యంగా 2 సంవత్సరాల నుంచి 7 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలే అధికంగా తప్పిపోతున్నారు. తరుచుగా పోలీస్టేషన్లకు తప్పిపోయిన పిల్లలు వస్తునే ఉన్నారు. ఈనెల 27న పట్టణంలోని కల్లు కంపౌండ్ సమీపంలో, సాయిబాబ టెంపుల్ సమీపంలో వేర్వేరుగా ఇద్దరు చిన్నారులు తప్పిపోయి స్థానికులకు కనపడితే పోలీసులకు అప్పగించారు. అంతకు ముందు రోజు మరో చిన్నారి సహితం ఇలాగే తప్పిపోతే అతడిని కూడా స్థానికులు గమనించి పోలీసులకు అప్పగించారు. పోలీసులు సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టులు చేయడం వాటిని తల్లిదండ్రులు చూడటంతో వారు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పిల్లలను తీసుకెళ్లడం ఇదే తంతుగా జరుగుతుంది. ఇదే మాదిరిగా ఎంతో మంది తల్లిదండ్రులు తమ పనుల్లో బిజీగా ఉండటం వల్లనో, మరే కారణంతోనో చిన్నారులను అదమరుస్తుండటంతో ఈ వ్యవహారాలు షాద్‌నగర్‌లో ఎక్కువవుతున్నాయి.

**పోలీసులు, స్థానికులు అప్రమత్తంగా లేకపోతే....**
చిన్నారులు తప్పిపోతున్న విషయంలో పోలీసులు కానీ, స్థానికులు కానీ అప్రమత్తంగా లేకపోతే దారుణమైన పరిస్థితులు తలెత్తే పరిస్థితులు లేకపోలేదు. ముఖ్యంగా ఇండ్ల నుంచి బయటకు వచ్చే చిన్నారులపై కిడ్నాప్ చేసే గ్యాంగులు కాచుకోని కూర్చుంటారు. తప్పిపోయిన పిల్లల ఇలాంటి గ్యాంగులకు దొరికితే ఇక వారి పరిస్థితి అంతే... షాద్‌నగర్ పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ చేస్తుండటంతో తప్పిపోతున్న చిన్నారుల ఆచూకి వెంటనే తెలిసిపోతుంది. తప్పిపోయి తమ వద్దకు వస్తున్న చిన్నారుల వివరాలు పోలీసులు వెంటనే స్థానిక సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండటంతో చిన్నారుల తల్లిదండ్రులకు వెంటనే కలుసుకోగలుగుతున్నారు. పట్టించుకోవాల్సిన తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోకపోతే ఏలా అని పలువురు స్థానికులు తల్లిదండ్రుల తీరును విమర్శిస్తున్నారు.

**తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి...**
చిన్నారులను ఆదమరుస్తున్న తల్లిదండ్రులకు సరియైన కౌన్సిలింగ్ అందించాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లల తల్లిదండ్రులకు వారి పిల్లలను ఎలా చూసుకోవాలో తెలియజేయాల్సిన అవసరం ఉందని, పూర్తి అవగాహన కల్పిస్తే మళ్లీ ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడుతారని అంటున్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యత పోలీసులు, చిన్నపిల్లల సంరక్షణ కోసం పనిచేసే నిపుణులు కాలనీల్లో, విద్యాసంస్థల్లో తగిన విధంగా కౌన్సిలింగ్‌లు ఏర్పాటు చేయించి తల్లిదండ్రులకు అవగాహన, బాధ్యత గురించి తెలియజేయాలంటున్నారు.

**స్పెషల్ కేర్ తీసుకోవాలి...**
చిన్నారుల విషయంలో వారి తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యలు స్పెషల్ కేర్ తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు ఆటలాడే సమయంలో వారి ప్రవర్తన గమనిస్తూ ఉండాలి. ఇంటి వద్ద పిల్లలు ఆడుకునే సమయంలో ఎవరైన పెద్దవారు తోడుగా ఉండాలి. చిన్నారుల పట్ల ఆజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంటుంది. పిల్లల విషయంలో స్పెషల్ కేర్ తీసుకోవడం చాలా అవసరం.

**- సీఐ, నవీన్‌కుమార్, షాద్‌నగర్.**



ఈ మధ్యకాలంలో తప్పిపోయిన చిన్నారులు (పాతచిత్రం)

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిపించాలి

**- సకాలంలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలి**
**- విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ హరీష్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28, (ప్రభాతవార్త) :**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ హరీష్ పోలీసు అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తునున వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువు లోపు ఛార్జీ షీట్ దాఖలు చేయాలన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలెక్టర్ హరీష్ అధ్యక్షతన ఎస్సీ,, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా ఛార్జీషీట్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం జరగాలంటే పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి ఛార్జీషీట్ ఫైల్ చేయాలన్నారు. లేని పక్షంలో కేసులు రోజుల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల బాధితులు నిరుత్సాహానికి లోనవుతారని అన్నారు. కేసు నమోదు అయినా తదనంతరం ఎఫ్ఐఆర్ తో పాటు బాధితుల ఆదార్ కార్డు, బ్యాంక్ వివరాలను కలెక్టరేట్‌కు సమర్పించాలని సూచించారు. ఇట్టి విషయంలో జాప్యం లేకుండా నివేదికలను సమర్పించినట్లయితే బాధితులకు పరిహారాన్ని సకాలంలో అందించేందుకు వీలుగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో జనవరి 2022 నుంచి మార్చి 2023 వరకు సైబరాబాద్, రాచకొండ పోలీసు కమీషనరేట్ పరిధిలో 314 కేసులు నమోదు కావడం జరిగిందని అందులో 36 కేసులు పెండింగ్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆదారాలను సేకరించి సకాలంలో ఛార్జీషీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్ రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. సామాజిక బహిష్కరణలు విధిస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందేవిధంగా చూడాలన్నారు. అట్రాసిటీ కేసుల్లో నిందితులు తప్పించుకోకుండా వారికి తగిన శిక్షపడేలా పూర్తి ఆధారాలు సేకరించి న్యాయస్థానంలో సమర్పించాలని అన్నారు. కాగా, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. కమిటీలోని అనధికార సభ్యులు కూడా క్రీయాశీలక పాత్ర పోషించాలని, క్షేత్రస్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ ఉన్నతాధికారులు, షెడ్యూలన కులాల అభివృద్ధి శాఖ అధికారి రామారావు, గిరి జన సంక్షేమ అధికారి రామేశ్వరి దేవి, ఆర్డీఓ సూ రజ్, సంబంధిత శాఖల అధికారులు, పబ్లిక్ ప్రాసి క్యూటర్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీల్లో నల్లా బిల్లులను రద్దు చేయాలి

**-మంత్రి మల్లారెడ్డి సమీక్షించి చొరవ చూపాలి**
**-టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి**
**-వారం రోజుల్లో నల్లా బిల్లులు రద్దు చేయకుంటే ఆందోళనలు చేస్తాం**
**-గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీకి ఓ న్యాయం**
**-తూంకుంట మున్సిపాల్టీకి ఓ న్యాయమా..?**
**-నల్లా బిల్లుల వసూల్‌లో వివక్షత..తేడా లెందుకు..?**



తూంకుంట మున్సిపాల్టీలోని వాటర్ (త్రాగునీరు) సప్లయి కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేసి మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న కౌన్సిలర్లు,పార్టీ అధ్యక్షులు, నాయకులు, మహిళలు,తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 28, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీలో ప్రభుత్వం వెంటనే నీటి సరఫరా నల్లా బిల్లుల (వసూల్)ను వెంటనే రద్దు చేయాలని, మంత్రి మల్లారెడ్డి స్పందించి అధికారులతో సమీక్షించి చొరవ చూపాలని, లేకుంటే వారం రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతామని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం నుంచి (హెచ్ఎండబ్ల్యుఎస్) వాటర్ సప్లయ్ కార్యాలయం వరకు మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్లెకార్డ్సు పట్టి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత తూంకుంటలోని వాటర్ సప్లయి మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ ఎన్నికలకు ముందుగా తెలంగాణ వ్యాప్తంగ ఉచితంగ త్రాగునీరును అందిస్తున్నట్లు తెలిపిందన్నారు. ప్రభుత్వం మాత్రం జిహెచ్ఎంసిలో మాత్రమే ఉచితంగ త్రాగునీటిని నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నారని, అదే మేడ్చల్ జిల్లాలోని మున్సిపాల్టీల్లో నల్లా బిల్లులను బలవంతంగ వసూల్ చేస్తున్నారని ఇదీ ఎంత వరకు సబబు అని అన్నారు. నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో నల్లా బిల్లులను పాతవి రద్దు చేసి కొత్తగా నల్లా కనెక్షన్ ఒక్కటికింకి వంద రూపాయలు మాత్రమే వసూల్ చేస్తున్నారని, మరీ తూంకుంట మున్సిపాల్టీలో మాత్రం నల్లా బిల్లులు నల్లా ఒక్కంటికి 270రూపాయలు వసూల్ చేస్తున్నారని, అయితే గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీకి ఓ న్యాయం, తూంకుంట మున్సిపాల్టీకి ఓ న్యాయమా అంటూ ఇదేమి ప్రభుత్వమని, నగరంలో ఉచితం, మున్సిపాల్టీలో ఇష్టానుసారంగ నల్లా బిల్లుల వసూల్ చేయటం ఎంత వరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మేడ్చల్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మున్సిపాల్టీలను విభజించి పాలిస్తున్నారా అని, వివక్షత, తేడాలు కనిపించటం లేదా అని, నియోజకవర్గంలో తూంకుంట మున్సిపాల్టీ లేదా అంటూ మంత్రి అసమర్ధతకు నిదర్శనమని హరివర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంత్రి మల్లారెడ్డి వెంటనే మున్సిపల్, సంబంధిత అధికారులతో సమీక్షించి నల్లా బిల్లులను రద్దు చేయించాలని హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ప్రజలకు కష్టాలు ఉండేవి కావని ఆయన అన్నారు. ప్రజలు అందరు కూడ బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల విసుగు చెందారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని హరివర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, నల్లా బిల్లులను రద్దు చేస్తుందని ఆయన అన్నారు. ఆ తరువాత వాటర్ సప్లయి కార్యాలయంలో నల్లా బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఆర్.పూజభరత్‌సింగ్, నియోజకవర్గ కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, టిపిసిసి సభ్యులు చంద్రశేఖర్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు వి.మురళీగౌడ్, జనార్దన్‌రెడ్డి, వై.నాగేశ్వర్‌గౌడ్, రాము, యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, మురళీగౌడ్, ధర్మారెడ్డి, కొండల్‌రెడ్డి, దర్శన్‌గౌడ్, జగన్, రవీందర్ గౌడ్, రాంచందర్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, బద్రి, రవీందర్, ఆదినారాయణ, పాండు, మల్లేశ్‌గౌడ్, శ్రీనివా స్,దుర్గయ్య, బాబు,బలవంతరెడ్డి, బిక్షపతి, ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు జగదీశ్‌గౌడ్, నవీన్‌రెడ్డి, భరత్, మహిళా నాయకురాలు నాగమణి, మంజుల, రజని, కళమ్మ, మేడ్చల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28, (ప్రభాతవార్త) :** దైవ భక్తికి, త్యాగానికి సేవ నిరతికి బక్రీద్ పండగు ప్రతీకగా నిలుస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం జరుపుకునే బక్రీద్ పర్వదినోత్సవం సందరర్భంగా ముస్లీం సోదరసోదరీమణులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం, సేవ అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ, అందరి మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ పాలన చేస్తున్నారని అన్నారు. గంగ జమున తహజీబ్‌తో అందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని అన్నారు. ముస్లీం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. అల్లా దయా అందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలనీ, బక్రీద్‌ను ఘనంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సహాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి.

## తహసీల్దార్ కార్యాలయానికి పవర్ కట్

**-రూ.3,75,000 విద్యుత్ బకాయిలు**
**-సేవలకు అంతరాయం -తప్పని ఇబ్బందులు**



విద్యుత్ సరఫరా నిలిపివేడంతో కార్యాలయం ఎదుట వేచి ఉన్న జనం

**కొడంగల్,జూన్ 28ప్రభాతవార్త**
కొడంగల్ తహశీల్దార్ కార్యాలయానికి విద్యుత్ అధికారులు సరఫరా నిలిపివేయడంతో బుధవారం సేవలకు అంతరాయం ఏర్పడింది. గతకొంతకాలంగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. రూ.3, 75,000 విద్యుత్ బిల్లులు బకాయి పడడంతోనే విద్యుత్ అధికారులను విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు తెలుస్తుంది.భూముల రి జిస్ట్రేషన్‌లు,పహణీలు,ఆర్ఓఆర్‌లు,కుల,ఆదాయ,స్థానిక ధృవపత్రాలు తదితర వాటికి సంభందించి తహశీల్దార్ కార్యాలయం నుంచే అందుతుండడంతో వాటి కోసం వచ్చిన జనం విద్యుత్ సరఫరా నిలిపివేసిన కారణంగా సేవలకు అంతరాయం ఏర్పడడంతో ప్రజలు నిరాశతో వెనుదిరిగారు.ప్రభుత్వానికి ప్రతిరోజు రెవెన్యూ ఆదాయం భారీగా సమకూర్చే తహశీల్దార్ కార్యాలయ అధికారులు విద్యుత్ బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం కారణంగానే విద్యుత్ సరఫరా నిలిచిపో యిందని వివిధ పనుల నిమిత్తం కారా ్యలయానికి వచ్చిన జనం చెప్పారు.

## గ్రూపు-4 పరీక్షలు సజావుగా నిర్వహించాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 28, ప్రభాతవార్త**
టిఎస్‌పిఎస్‌సి జూలై 1న గ్రూపు-4 పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, నిబంధనల పాటించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి అధికారులకు సూచించారు. బుదవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో పరీక్షల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జులై 1న టిఎస్‌పిఎస్‌సి నిర్వహించే గ్రూపు-4 పరీక్షలు నియమ,నిబంధనల మేరకు పకడ్బంధీగ ఏర్పాట్లు చేసి అభ్యర్థులు సజావుగా పరీక్షలు రాసే విధంగ చూడాలని అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని ఆయన సూచించారు. జులై 1న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండవ పేపర్ పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 90,220మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, దీని కోసం జిల్లాలో 187పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి గైడ్‌లైన్స్‌ను ప్రతి ఒక్కరు చదివి నిబంధనలు పాటించాలన్నారు. లైజనింగ్ అధికారులు, ఛీఫ్ సూపరిండెంట్లు పరీక్షా కేంద్రాలకు ముందస్తుగానే సందర్శించి త్రాగునీటి వసతి, విద్యుత్, సీటింగ్, సిసి కెమెరాలు, ఇతర మౌళిక వసతులను సరి చూసుకోవాలన్నారు. పరీక్షా రోజు పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించాలని, 144సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఆశ, ఒక ఎఎన్ఎంలను ఉంచాలని, పోలీస్ బందోబస్తు పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే ముందు క్షుణ్ణంగ తనిఖీ చేసి లోపలికి పంపాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులను చెక్ చేసేందుకు పురుషులను, మహిళలను ప్రత్యేకంగ సిబ్బంది ఉండాలని అన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్లతో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఒరిజినల్ తీసుకుని రావాలన్నారు. గ్రూపు 4పరీక్షకు 15నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రం గేట్ మూసివేయాలని, ఉదయం జరిగే పరీక్షకు 8గంటల నుంచి 9.45వరకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 1గంట నుంచి 2.15గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. గేట్ మూసిన తరువాత ఎవరిని లోపలికి అనుమతించటం జరగదని అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు పోలీస్ బందోబస్తుతో స్ట్రాంగ్ రూమ్ నుంచి నిబంధనలు పాటిస్తూ తరలించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా డిఆర్ఓ లింగ్యానాయక్, ఛీఫ్ సూపరిండెంట్స్, లైజనింగ్ అధికారులు, రూట్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఛీఫ్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కాలువ పూడికకు నిధులు మంజూరు

### -ఇరిగేషన్ ఏఈ నవీన్



సర్వే చేస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు

**ధారూర్ జూన్28,ప్రభాతవార్త :**
జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు కోటిపల్లి ప్రాజెక్టుకు కుడి కాలువ పూడిక తీయడానికి రూ.36 లక్షల నిధులు మంజూరైనట్లు ఇరిగేషన్ ఏఈ నవీన్ తెలిపారు.నిధులు మంజూరు కావడంతో సర్వే పనులు ప్రారంభించినట్లు సర్వే అనంతరం పూడికతీత పనులు ప్రారంభమవుతాయన్నారు.అలాగే ప్రాజెక్టు కాలువలు సరి చేయడం చెట్లు తొలగించడం తూములు రిపేరింగ్ కోసం 40 కోట్లు మంజూరై కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారూర్ జూన్28,ప్రభాతవార్త :**
ధారూర్ మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి మాతృమూరినత అంజిలమ్మ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా మరణించడంతో బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మేతుకు ఆనంద్ వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,రాములు,తదితరులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి



**తలకొండపల్లి జూన్28,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గుట్టఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బుధవారం భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వెంక్రటావు పేట్ ,మెదక్‌పల్లి,గడ్డమీది తండా సర్పంచ్‌లు హైమావతి రమేష్,ఈశ్వర్ నాయక్,ఉప సర్పంచ్ నరేష్ ముదిరాజ్,రవి ముదిరాజ్‌లు గ్రామ ప్రజలని అందరిని కలిసి మద్దతు తెలిపాలని వినతిపత్రాలు అందజేశారు.దీనికి వారందరూ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,మండల బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు రేణు రెడ్డి,డేవిడ్ ,రఘురాములు,ఉప సర్పంచ్ బాలస్వామి, బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,మాజీ ఎంపిటిసి వెంకటయ్య,రాజేందర్ ,శరత్,చంద్రశర్మ,మైసయ్య, రాజశేఖర్,జంగయ్య,కిషన్ ,మల్లేష్,మోహన్ రెడ్డి,విష్ణు,ముత్యాలు, పవన్,మోహన్, జగన్, నర్సింహా,పరమేష్,సాయిలు,రాజు,దశరథ్,మహేందర్,జగదీష్,గట్టుఇప్పలపల్లి ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సాగుతున్న గ్రామపంచాయతీ నిర్మాణ పనులు



చకచక సాగుతున్న చాకలిధని గుట్ట తండా గ్రామపంచాయతీ నిర్మాణ పనులు

**నందిగామ జూన్28,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని జెపి దర్గా వేళ్లే దారిలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు చక చక సాగుతున్నాయి.గ్రామపంచాయతీ అవిర్భావం మొదలు ఇరుకు గదులతో ,అరకొర సౌకర్యాలతో గ్రామపంచాయతీ కార్యాలయ అధికారులు,వార్డు సభ్యులు,పనుల కోసం వచ్చిపోయే గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ప్రత్యేక చొరవతో ఈజిఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మాణ పనులను వేగవంతం చేశారు.సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ శుభకార్యానికి ఈ నెల 8వ తేదిన జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాంక శివ శంకర్ గౌడ్, వైస్ ఎంపిపి ఎం.మంజుల తులసి రాంలు భూమి పూజ చేశారన్న సంగతి తెలిసిందే.నూతన గ్రామపంచాయతీ నిర్మాణంతో తమ ఇబ్బందులు తొలుగుతాయని ఇక్కడి తండాల ప్రజలు విశ్వసిస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న సిఐ,పోలీసులకు ఘన సన్మానం

**తలకొండపల్లి జూన్28,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం బదిలీపై వెళ్తున్న పోలీసులను ఘనంగా సన్మానించారు.ఆమనగల్ సిఐ జాలా ఉపేందర్,తలకొండపల్లి ఏఎస్ఐ నరసింహులు శెట్టి,హెడ్ కానిస్టేబుల్ రవీందర్,కానిస్టేబుల్ అశోక్ రెడ్డిలను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన సన్మాన సమావేశంలో ఆమనగల్ సిఐ ఉపేందర్ మాట్లాడుతూ....ప్రభుత్వ ఉద్యోగులు రిలీఫ్‌పై వెళ్లడం విధులలో భాగమేనన్నారు.తను చేసిన పరిధిలో అన్ని వర్గాల ప్రజలు నాయకులు సహకారం అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎస్సై వెంకటేష్,మండల జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు విష్ణువర్ధన్ ,గౌరవ అధ్యక్షుడు దరువుల శంకర్, అధ్యక్షుడు వెంకటరెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,జయమ్మ వెంకటయ్య,విజయ్ కుమార్ రెడ్డి,ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు జోగు రమేష్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి,జర్నలిస్ట్ నాయకులు తిరుపతి, శేఖర్, శ్రీను,నాయకులు బచ్చు,మనోహర్, శంకరయ్య, విటల్,విజయ్, తదితరులు ఉన్నారు.



బదిలిపై వెళ్తున్న పోలీసులను సన్మానిస్తున్న దృశ్యం

## మాపై దౌర్జన్యం చేసిన సర్పంచ్ జాంగీర్,యాదయ్యలపై చర్యలు తీసుకోవాలి

### -చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు మంగళి సక్కుబాయి

**చేవెళ్ల, జూన్ 28, ప్రభాతవార్త**
ఉరెళ్ల గ్రామంలో ఉరెళ్ల గ్రామ సర్పంచ్ జాంగీర్ అండదండలతో గ్రామానికి చేందిన మంగళి యాదయ్యతోపాట మరికొందరు మా స్థలంను కబ్జా చేసి మాపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉరెళ్ల గ్రామానికి చేందిన బాదితురాలు మంగళి సక్కుబాయి చేవెళ్ల పోలీసులకు పిర్యాదు చేశారు. నన్ను నా భర్త వెంకటేష్‌ను పలు భూతులు తీడుతూ మమ్ములను కోట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు.మాకు సంబందించిన స్థిరాస్తిలో దౌర్జన్యంగా అక్రమించుకుని ఇల్లును నిర్మించుకుంటున్నారని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ జాంగీర్ తమను సమాసీకంగా వెదింపులకు గురిచేస్తున్నాడని, మీరు ఊర్లోకి రావోద్దు.మీకు ఊర్లో ఇల్లు జాగలను దోరకనీయను..నా మాటలు వినకుంటే మీ సంగతి చూస్తాఅంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని పిర్యాదు చేశారు.నెను చేప్పిన మాట వినకపోవటానికి నీభర్త ఎవరు నీవు నీభర్త స్థలంను తీసుకువచ్చారంటూ బేదింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. గ్రామ సర్పంచ్ జాంగీర్ అండతో మాపై దాడిచేయడమే కాకుండా మా జాగను కబ్జా చేస్తున్న మంగళి యాదయ్య అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామ సర్పంచ్ జాంగీర్ తమను మానసీకంగా వేదింపులకు గురిచేస్తున్నాడని, నీవు అడదాని మాట వింటవా అమె ఎవరు అంటూ చులకన చేసి హెళన చేస్తున్నారని పిర్యాదు చేశారు.మాపై దాడి చేపించిన గ్రామ సర్పంచ్ జాంగీర్,మాపై దాడి చేసిన మా బావ యాదయ్య, అయన బార్య విజయలపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని కోరారు. వారితో మాకు ప్రాణ హని ఉందని, మాకు న్యాయం చేయాలని కోరారు.తమ స్థలం కబ్జా చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఆర్డిఓకు, ఎంపిడిఓకు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు.ఇట్టి విషయంపై గ్రామ సర్పంచ్ జాంగీర్‌ను వివరణ కోరగా నాకు ఎం సంబందంలేదు, ఇద్దరు అన్నదమ్ముల మద్య ఇంటిస్థలం పంచాయతీ ఉందన్నారు. ప్రభుత్వం ఇంటిస్థలం మంజూరు చేసింది, వారు కట్టుకుంటున్నారు. పలుమూర్లు పెద్దల సమక్ష్యంలో పంచాయతీలో ఇరువురురిని రాజీ కుదిర్చిన వెంకటేష్ వినడంలేదని తెలిపారు.నాపై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవంలేదని,నాపైలేనిపోని ఆరోపణలు చేయడం మంచిదికాదని సర్పంచ్ జాంగీర్ తెలిపారు.



ఉరెళ్లలో మాస్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్న దృశ్యం

## మండల కేంద్రానికి టిఎస్‌ఆర్టీసి సబ్ అర్బన్ సర్వీసులు ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్

**కడ్తాల్,జూన్ 28 ప్రభాతవార్త :**
మండల కేంద్రం హైదరాబాద్ నగరానికి అత్యంత సమీపంలో ఉండడంతో ప్రతి రోజు వందలాది మంది విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు, మల్టీపర్పస్ వర్కర్లు హైదరాబాద్ నగరానికి తమతమ కార్యాకలాపాలు కొనసాగించడానికి రోజు వారి ప్రయాణాలు జరుపుతున్నారని తద్వారా జిల్లా బస్సులలో ప్రయాణించడంతో జిల్లా బస్సు పాస్ సౌకర్యానికి అధికమొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుందని, అందువలన కందుకూరు మండల కేంద్రం వరకు ఉన్న సబ్ అర్బన్ బస్సు సేవలను కడ్తాల్ మండల కేంద్రం వరకు పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు వినతి పత్రం సమర్పించారు. సబ్ అర్బన్ బస్ సేవలతో విద్యార్థుల, ఉద్యోగుల, ఇతర బస్ పాసుల నెలవారి మొత్తం జిల్లా బస్సు సర్వీసుల కంటే తక్కువగా ఉంటుందని ఎక్కువ బస్ సర్వీసులు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యేకు తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి టిఎస్‌ఆర్టీసీ ఎండి సజ్జనార్‌తో మాట్లాడి కందుకూరు వరకు అందుబాటులో ఉన్న సబ్ అర్బన్ బస్ సర్వీసులను కడ్తాల్ మండల కేంద్రం వరకు కొనసాగించే విషయాన్ని పరిశీలించాలని వెంటనే సర్వీసులు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శరవేగంగా పెరుగుతున్న మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఒక లక్ష లీటర్ల ఉపరితల మిషన్ భగీరథ నీటి ట్యాంకుకు అనుసంధానించి ఇంట్రా పైప్‌లైన్, నల్లాలు ఏర్పాటు చేయడానికి 2,3,12 వార్డులను కలిపే విధంగా నూతనంగా మరొక లక్ష లీటర్ల నీటి ట్యాంకును ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు జోగు వీరయ్య, జిల్లా విజిలెన్స్ కమిటి సభ్యులు పత్యానాయక్, మర్రిపల్లి సర్పంచ్ జంగయ్య, బాలాజీనగర్ సర్పంచ్ బిచ్చనాయక్, టిఆర్‌ఎస్ మండల నాయకులు రాజేందర్‌యాదవ్, వార్డు సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్నం కుటంబానికి రాజకీయం ప్రసాదించిన చేవెళ్లను మరువలేము

### -చేవెళ్లలోని మహనీయుల విగ్రహాలకు ఘనంగా నివాళులు

### -బిఆర్‌ఎస్ యువ నాయకుడు పట్నం రినిష్‌రెడ్డి వెల్లడి

**చేవెళ్ల, జూన్ 28, ప్రభాతవార్త**
పట్నం కుంటుంబానికి రాజకీయ జీవితం ప్రసాదించిన చేవెళ్ల గడ్డను మరువలేమని బిఆర్‌ఎస్ యువ నాయకుడు,మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తనయుడు పట్నం రినిష్‌రెడ్డి వెల్లడించారు.తాండూరులో క్రికెట్ పోటీల ముగింపుకు వెళ్తున్న బిఆర్‌ఎస్ యువ నాయకుడు,మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తనయుడు పట్నం రినిష్‌రెడ్డికి బుదవారం చేవెళ్లలో నాయకులు ఘనస్వాగతం పలికారు. చేవెళ్లలోని మహనీయులైన బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే,బాబు జగ్జీవన్‌రామ్,చాకలి ఐలమ్మ, ఇంద్రారెడ్డి, రాజేందర్‌రెడ్డిల విగ్రహాలకు పూలమాలలువెసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్బంగా బిఆర్‌ఎస్ యువ నాయకుడు,మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తనయుడు పట్నం రినిష్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా రాష్ట్ర స్థాయిలో పెరు ప్రఖ్యాతలు సంపాదించామంటే ఇందుకు చేవెళ్ల జనం అండదండలే కారణమన్నారు.చేవెళ్ల జనంను చేవెళ్ల గడ్డను పట్నం కుటుంబం ఎన్నడు మరువదని, ఊపిరి ఉన్నంత వరకు చేవెళ్ల జనంకు పట్నం కుటుంబం అండగాఉంటుందన్నారు. తన కుటుంబ సభ్యులు ఏ విధంగా జనం కోసం పరితపిస్తూన్నారో తానుకూడ జనం సమస్యల కోసమే నిత్యం పాటుపడుతామన్నారు.నిత్యం ప్రజల మద్యలో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చిన ముందుకు వచ్చి పరిష్కరిస్తామన్నారు.ప్రజలకు సేవ చేయడమే తమ ఏకైక లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు రఘువీర్‌రెడ్డి,మంగళి యాదగిరి, మాసన్నగారి మానిక్యరెడ్డి,బేగరి నర్సింలు,గుడ్డెన్నోళ్ల మాణిక్యం పాల్గోన్నారు.



చేవెళ్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు నివాళులర్పిస్తున్న బిఆర్‌ఎస్ యువ నాయకుడు పట్నం రినిష్‌రెడ్డి

## ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

**షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :**
షాబాద్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు దాదె మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం షాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స, పెన్నులు, పెన్సిల్ తదితర వస్తువులు పాఠశాలలోనే అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు ఏం చేస్తునా న్నరని ప్రశ్నించారు. ఐఐటీ పేరు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నిలువుదోపిడి చేస్తున్నారన్నారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్మవద్దని నిబంధనలు ఉన్నా, కొన్ని పాఠశాలలు మమ్మలిని ఎవరు ఏం చేస్తారులే అన్న చందంగా వ్యవహరిస్తోందన్నారు. వెంటనే మండల విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల విద్యాకార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, విక్రమ్, శ్రీను, రాకేష్, ఉపేందర్, నవకుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు నగదుతోపాటు మెమోంటోను అందజేస్తున నాయకులు, ఉపాధ్యాయులు

**షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ ఎమ్మెల్సీ జనార్ద న్‌రెడ్డి, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని హైతాబాద్ ఉన్నత పాఠశాలలో అదే పాఠశాలకు చెందిన వల్లభనేని మాధవి అనే ఉపాధ్యాయురాలు ఈ ఏడాది 10వ తరగతిలో మంచి గ్రేడు సాధించిన మండలంలోని 10ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 11మంది విద్యార్థులకు రూ.4వేల చొప్పున నగదును అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ జడల లక్ష్మిరాజేందర్‌గౌడ్, ఎంఈవో శంకర్‌రాథోడ్, సర్పంచ్ మల్లేష్, హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సుదర్శన్, జంగయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## దాతల చేయూత అభినందనీయం

**శంకర్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త:** మండలంలోని జనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాల్మీకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ చేతుల మీదుగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అక్బర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల శారీరక అభివృద్ధికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. దాతలు అందించిన నాలుగు రకాల క్రీడా సామాగ్రి అయిన క్రికెట్ సెట్స్, బ్యాడ్మింటిన్ సెట్స్, ఫుట్‌బాల్, టెన్నికాయిట్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింగరావు, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, లలిత, పద్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



జనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రిన్ని అందజేస్తున్న దృశ్యం

## గురుకుల పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన అధ్యాప ఖాళీల భర్తీ

**మొయినాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:**
రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయడానికి నార్సింగ్‌లోని బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 30న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డా.శారదా వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు జరిగే వాక్ ఇన్ ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలిపారు. షేక్‌పేట్‌లో ఇంగ్లీషు 2, ఫిజిక్స్ 1, సోషల్ 1, నార్సింగ్‌లో ఫిజికల్ సైన్స్ 1, గౌలిదొడ్డిలో ఫిజికల్ సైన్స్ 1, చేవెళ్ల పాఠశాలలో గణితం 1, లైబ్రేరియన్ 1, శంకర్‌పల్లి పాఠశాలలో పియస్‌యస్‌టి 1, హిందీ 1, ఇంగ్లీషు 1, సోషల్ 1 ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు.

## బాకారంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి



రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బద్దుల సుధాకర్ యాదవ్

**మొయినాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బద్దుల సుధాకర్ యాదవ్ బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డిని కోరారు. ఈ మేరకు బాకారం గ్రామస్తులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తమగ్రామంలో ఇప్పటి వరకు గ్రంథాలయం లేదని, గ్రంథాలయం ఏర్పాటు చేస్తే పిల్లలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మరింత ఉపయోగంగా ఉంటుందని అన్నారు. అంతే కాకుండా ఒక గ్రంథాలయం దేశానికి కాబోయే ఎంతోమంది మేధావులను తయారు చేస్తుందని అన్నారు. బాకారం గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించినందుకు సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, వార్డు సభ్యుడు ఇమ్మడి వినయ్‌రెడ్డి, నారాయణపురం మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



జూలై 3వ తేదిన చేవెళ్లలో దొడ్డి కోమురయ్య విగ్రహ ప్రతిష్టాపనకు హజరు కావాలని బుధవారం చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డిని తన నివాసంలో కలిసి విన్నవించిన చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి,బిఆర్‌ఎస్ మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్, వైస్ ఎంపిపి శివప్రసాద్, మండల కురుమ సంఘం నాయకులు తదితరులు (చేవెళ్ల – ప్రభాతవార్త)

## పాఠ్యపుస్తకాల విక్రయాలపై ఏబీవీపీ ఆందోళన



వివేకా విద్యాభారతి పాఠశాలలో పుస్తకాల గదికి తాళం వేస్తున్న సీఆర్‌పీ అహ్మద్, చిత్రంలో ఏబీవీపీ ఆంధోళనకారులు

**ఆమనగల్లు, జూన్28, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని వివేకా విద్యాభారతి పాఠశాల ఎదుట బుధవారం ఏబీవీపి ఆంధోళన చేపట్టింది. పాఠశాలలో అధిక ఫీజులు, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాల విక్రయించడాన్ని నిరసిస్తూ ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసింది. పాఠశాల ఎదుట కొద్దిసేపు బైఠాయించి నినాదాలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్నారని పేర్కొంటూ ఫోనులో స్థానిక ఎంఈఓ సర్దార్‌నాయక్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎంఈఓ కార్యాలయ సీఆర్‌పీ అహ్మద్‌ను వివేకా విద్యాభారతి పాఠశాలకు పంపించి విచారించవలసిందిగా ఆదేశించారు. దీంతో సీఆర్‌పీ అహ్మద్ పాఠశాలకు చేరుకోగా గదిలో ఉన్న పుస్తకాలను గుర్తించి ఎంఈఓకు సమాచారం అందజేశారు. ఈమేరకు ఎంఈఓ ఆదేశాలకనుగుణంగా విక్రయానికి ఉంచిన పుస్తకాల గదిని ఏబీవీపీ ఆంధోళనకారుల ముందే తాళం వేసి సీజ్ చేశారు. పాఠ్య పుస్తకాల విక్రయాలను కొనసాగిస్తే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆంధోళనకారులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరటి భరత్, రాష్ట్ర నాయకుడు లండం మల్లేశ్, మొక్తాల సాయి, చిన్నంశెట్టి మల్లేశ్, అంజి, శివ, సుమన్‌నాయక్, శివగౌడ్ తదితరులు ఉన్నారు.

## నందిగామ కొత్త సిఐగా ఎన్ సురేష్

### -బాధ్యతలు అప్పగించిన సిఐ రామయ్య

### -అభినందనలు తెలుపుకున్న ఇరువురు సిఐలు



నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఇరువురు సిఐలు అభినందించుకుంటున్న దృశ్యం

**నందిగామ జూన్28,ప్రభాతవార్త :**
నందిగామ మండల నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఎన్.సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇదివరకు ఇక్కడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించిన సిహెచ్ రామయ్య కొత్త సిఐకి బాధ్యతలను అప్పగించారు.ఇన్నాళ్లు ఇక్కడ విధులు నిర్వహించిన రామయనయ హైదరాబాద్ గచ్చిబౌల్లి ,క్రైం బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లారు.బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఇరువురు సిఐలు పూల బోకే ఇచ్చుకుంటూ అభినందనలు తెలిపుకున్నారు.

**బదిలీపై వెళ్లిన సిఐ రామయ్యకు సన్మానం :**
కొత్తగా వచ్చిన సిఐ సురేష్‌కు బాధ్యతలు అప్పజెప్పి వెళ్లిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రామయ్యను నందిగామ పోలీస్ సిబ్బంది గజమాల వేసి ఘనంగా సన్మానించారు.స్టేషన్ వీడి వెళ్తున్న క్రమంతో కొంతమంది పోలీస్ సిబ్బంది,అభిమానులు,కంటతడి పెట్టుకున్నారు.సిఐ చాంబర్ నుండి మెయిన్ గెటు వరకు కాలినడకన వచ్చిన రామయ్యను సిబ్బంది పూలు చల్లుతూ సాగనంపారు.మృదుస్వభావి,విధి నిర్వహణలో ఫ్రెండ్లీ పోలీస్‌గా ,ఆపదలో ఆపద్బాంధవునిగా,సమాజ సేవలో అందరి ఆదారాభిమానాలు చూరగోన్న రామయ్య సేవలను కొనియాడారు. ఎళ్లవేళల ఆయురారోగ్యాలతో ఉంటూ భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని భగవంతుని వేడుకున్నారు.

## మల్లిఖార్జున స్వామి స్టేజీ నాటానికి విరాళం

**తలకొండపల్లి జూన్28,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధాన గ్రామంలో మల్లిఖార్జున స్వామి స్టేజీ నాటాకానికి నిర్వహించడంతో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ నాటానికి విరాళంగా 10వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతరించిపోతున్న కళను ప్రోత్సహించడం మన బాధ్యత అని ఇలాంటి నాటకాలకు నా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు,బిఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే



తిమ్మారెడ్డిగూడలో ప్రచారం చేస్తున్న కంజర్ల ప్రకాష్

**షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :**
తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచం మొత్తం భారత్‌వైపు చూస్తుందన్నారు. దేశంలో పేదల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకువచ్చాడన్నారు. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానని తెలంగాణను దోచుకున్నాడన్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్,బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వెంకటేష్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాణెయ్య, నాయకులు అనంతం, శంకర్, సుమన్, రాజేందర్, రాజు, శ్రీహరి, కరుణాకర్, అనిల్, బిక్షపతి తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని మాజీ ఎమ్మెల్సీ జనార్ద న్‌రెడ్డి, టీఎస్‌ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినివాస్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని హైతాబాద్ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థుల్లో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలన్నారు. చెట్లే మానవుని మనుగడకు జీవనాధారమన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్‌ఎస్‌వో రాష్ట్ర కార్యదర్శి అనిల్‌యాదవ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్సీ, టీఎస్‌ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు

## సాయిబాబా మందిరంలో శానిటేషన్ నిర్వహించాలి

**తాండూరు టౌన్ జూన్ 28,ప్రభాతవార్త :** గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో శానిటేషన్ ,పరిసరాల పరిశుభ్రత చేయించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.బుధవారం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ....తాండూర్ పట్టణంలోని కొకట్ రోడ్డులోని సాయి బాబా మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం జూలై 2 పట్టణ పురవీధుల్లో ఉత్సవమూర్తి ఊరేగింపు మరియు సోమవారం జూలై3వ తేది మేలు కొలుపు హారతి నుండి పుష్పాభిషేకం సాయంకాల సమయంలో పల్లకి మొదలుకొని భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులందరూ విచ్చేసి బాబా వారి సేవల్లో పాల్గొనాలని మనవి చేశారు.

## శాంతియుతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

### -ఎస్ఐ సంతోష్ కుమార్

**ధారుర్ జూన్28,ప్రభాతవార్త :** ముస్లిం సొదరులు బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ధారుర్ ఎస్ఐ సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ముస్లిం సోదరులు వ్యర్థ పదార్థాలను ఇతరుల మనోభావాలు దెబ్బ తినకుండా ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా,ప్లాస్టిక్ కవర్లు లేదా బ్యాగులలో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణకు వచ్చినప్పుడు వాహనంలో వేయ్యాలన్నారు.అలాగే ప్రజలందరూ మతసామరస్యంతో ఎలాంటి కలహాలు,కొట్లాటలు లేకుండా పండగ జరుపుకోవాలని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన కాసాని వీరేష్



**చౌడాపూర్ జూన్28,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై టిడిపి రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ ప్రారంభించారు.వీరేష్ మాట్లాడుతూ....పార్టీ కార్యాలయం ప్రారంభించడం ఆనందంగా ఉందని,రాబోయే రోజుల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంతో గ్రామ గ్రామాన పర్యటిస్తామని తెలిపారు.గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని మండల నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రహాసన్,టిడిపి సీనియర్ నాయకులు బాల ముకుంద,మాణిక్యం,మండల టిడిపి అధ్యక్షుడు మాసయ్య,టిడిపి యువ నాయకులు ,రామస్వామి, కృష్ణ,రవి,ఆంజనేయులు,సుధాకర్,చెన్నయ్య,నరేష్,తిరుమల, సుధాకర్,శేఖర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం



**చౌడాపూర్ జూన్28,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చాకలపల్లి గ్రామంలో బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి ఆధ్వర్యంలో నిర్వహించారు.చాకలపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను ,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య,మండల ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్,రామాంజనేయులు,జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్,దోమ రమేష్ ,సీనియర్ నాయకులు పురుషోత్తం ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మాసయ్య, ఆంజనేయులు,చెన్నయ్య,యువ మోర్చ మండల అధ్యక్షుడు శరత్,చాకలిపల్లి భూత్ అధ్యక్షుడు శివ కుమార్,సంతోష్,యువ నాయకులు,పటేల్ రమేష్,శివప్రసాద్,వెంకటేష్,మహేష్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత



**శంషాబాద్ జూన్28, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు పౌష్టికాహారం అందించడం కోసం వారి శారీరక మానసిక ఎదుగుదల కోసం చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ బుధవారం నర్కుడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేశారు.ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ.....ప్రదాని నరేంద్రమోడీ భావి భారత పౌరులకు బిజెపి నాయకులు కార్యకర్తలు దగ్గర ఉండి సరియైన పౌష్టికాహారం అందించడానికి ముందుకు రావాలని ఇచ్చిన పిలుపు మేరకు పాఠశాలల్లో చిన్నారి బాలబాలికలకు ఆహార పదార్థాలను పళ్లను అందజేసినట్లు తెలిపారు.చిన్నారి బాలబాలికలకు ఎలాంటి అవసరం ఉన్న తనను సంప్రదిస్తే కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.గ్రామాలలో ఉండే బిజెపి కార్యకర్తలు తరచుగా అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులకు కావలసిన వాటిని సమకూర్చాలని పెళ్లిరోజు పుట్టిన రోజు లాంటి సందర్భాలలో విద్యార్థులతో కలిసి జరుపుకోవాలని బుక్క వేణు గోపాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సునిగంటి సిద్దులు,బిజెపి ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి నాన్నవాళ్ల కుమార్ యాదవ్,శంషాబాద్ మండలం బిజెవైఎం ఉపాధ్యక్షుడు కనకమామిడి కృష్ణ ముదిరాజ్ ,మేండే కుమార్ యాదవ్,మహేష్,నాగేష్ గౌడ్,వెంకటేష్,శ్రీనివాస్, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

### -పోలీస్ వాహనంలో మృతదేహం తరలించిన ఎస్ఐ

**బొంరాస్‌పేట్,జూన్28,ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందడం జరిగిందని ఎస్ఐ శంకర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డి అనే వ్యక్తి పొలం దగ్గర ఎరువు కోసం ట్రాక్టర్ తీసుకోని వెళ్ళగా కరెంట్ వైర్లు తగులుతాయని కరెంట్ అపుచేయడానికి దగ్గర్లో ఉన్న ట్రాన్స్‌ఫర్మర్ దగ్గరకు వెళ్ళగా అక్కడ విద్యుత్‌షాక్ తగిలి మృతి చెందడం జరిగిందని అయన తెలిపారు.విద్యుత్‌షాక్ తగిలిన వ్యక్తిని కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు.పోలీస్ వాహనంలో కొడంగల్ నుండి పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించడం జరిగిందని ఎస్ఐ శంకర్ తెలిపారు.

# యువతలో ఉత్సాహాన్ని నింపేందుకే పోటీలు

- పిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి
- యువతను మత్తు బారిన పడకుండా చూస్తా
- యువ నాయకుడు పట్నం రినీష్‌రెడ్డి
- పరోక్షంగా ఎమ్మెల్యేపై విసుర్లు
- పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ
- క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.2లక్షల బహుమతి



విజేతలకు ట్రోఫిని అందజేస్తున్న నాయకులు.

**తాండూరు, జూన్ 28, ప్రభాతవార్త :**
యువతలో నైపుణ్యాన్ని వెలికితీసి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపేందకు క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడుతాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు, నిరుపేదలకు అండగా నిలిచేందకు పిఎంఆర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మరోవైపు యువతను మత్తు భారిన పడకుండా చూస్తానని యువ నాయకుడు ఎమ్మెల్సీ తనయుడు పట్నం రినీష్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిపై పరోక్షంగా విసుర్లు కురిపించారు. ఇటీవల గ్రామీణ ప్రాంత యువతలో నైపుణ్యాన్ని వెలికితీసేందకు పిఎంఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బుధవారం ట్రోఫీలు, ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భాంగంగా యువనాయకుడు రినీష్‌రెడ్డి ఆద్వర్యంలో పట్టణంలో సుమరు 4వేల బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. విలియమూన్ చౌరస్తా నుండి ఇందిరాచౌక్, శివాజీచౌక్, భద్రేశ్వచౌక్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహానీయులు, ఉద్యమ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అథితిగా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందకు క్రీడాపోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఏడాది పిఎంఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుదని అన్నారు. అంతేకాకుండా ట్రస్ట్ ఆద్వర్యంలో విద్యా, వైద్య, ఉపాధి రంగాలతో పాటు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు ఉచిత వైద్య శిభిరాలతో పాటు, విద్యార్థులకు చేయూత అందించేందకు ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు. అంతకుముందు యువనాయకుడు రినీష్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరులో కొందరు స్వార్థ రాజకీయాలకోసం యువతను చెడుదారి పట్టిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యేపై పరోక్షంగా విసుర్లు వేశారు. పూజలు, యాగాలు అంటూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని పూజలు, యాగాలు చేసినా ప్రజలు క్షమించరని అన్నారు. యువత చెడుదారి పట్టకుండా... మత్తు భారిన పడకుండా చూస్తానని రినీష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. యువతను సన్మార్గంలో నడిపించడంతో పాటు క్రీడలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మాటలు తక్కువగా మాట్లాడినా చేతల్లో తను అనుకున్న పని చేసి చూపిస్తానని చెప్పారు. పిఎంఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం టోర్నమెంట్‌లో నియోజకవర్గ స్థాయి విజేతగా నిలిచిన పెద్దెముల్ జట్టుకు రూ.2లక్షల నదదు, ట్రోఫి, రన్నర్‌గా నిలిచిన మంతన్‌గౌడ్ తండా జట్టుకు రూ.1లక్ష నగదుతో పాటు ట్రోఫిని అందజేశారు. అదేవిదంగా మండల స్థాయిలో విన్నర్ జట్టుకు రూ.50వేల నగదు, ట్రోఫి, రన్నర్ జట్టుకు రూ.25వేల నగదు ట్రోఫితో పాటు టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లకు ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, నాయకులు గాజీపూర్ నారాయణరెడ్డి, రవిగౌడ్, డాక్టర్ సంపత్‌కుమార్, అజయ్‌ప్రసాద్, మసూద్, పట్లోళ్ల నర్సింలు, పట్లోళ్ల బాల్‌రెడ్డి, గడ్డలి రవీందర్, రొంపల్లి సంతోష్‌కుమార్, బిర్కడ్ రఘు, మున్సిపల్ కౌన్సిలర్లు, శోభారాణి, నీరజా, ప్రవీణ్‌గౌడ్, రాము, నియోజకవర్గంలోని వివిద మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ హరీష్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28, (ప్రభాతవార్త) :**
జూలై 1న జరుగనున్న గ్రూప్ 4 పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ తిరుపతిరావుతో కలిసి సూపరింటెండెంట్లు, లైజైనింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జూలై 1న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పేపర్ 2 పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాల్లో మొత్తం 98 వేల 988 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని అందుకు గానూ మొత్తం 282 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలనానరు. పరీక్షల నిర్వహణ కోసం ప్రత్యేకాధికారులను నియమించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగుకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ ఆశ, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు ఓటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పరీక్ష కేంద్రాలలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎలాంటి పోరపాట్లకు తావియ్యరాదని సూచించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య పరీక్ష జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షల నిర్వహణకు లైజన్ అధికారులను నియమించడం జరిగిందని వారు చీఫ్ సూపరింటెండెంట్‌లతో పాటు పరీక్ష కేంద్రంలో ఉండి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని విషయాలలోనూ అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు గైడ్లైన్స్ అనిననంటిని పున:శ్చరణ చేసుకోవాలన్నారు. ఇన్విజ్‌లేటర్లు జాప్యం చేయకుండా కరెక్ట్ టైంకు ఓఎంఆర్ షీట్ అందించేవిధంగా ప్లాన్ చేసుకోవాలని టైం ప్రకారం ప్రశ్నా పేపర్ ఇవ్వాలని, టైం పూర్తయిన వెంటనే తీసుకోవాలన్నారు. ఎక్కువ మంది ఉన్న పరీక్ష కేంద్రంలో అదనంగా అసిస్టెంటన చీఫ్ సూపరింటెండెంట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్‌ఫోన్లు, రైటింగ్ పాడ్స్ అనుమతించరాదనీ తెలిపారు. పరీక్ష కేంద్రాలలోని అన్ని గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవేని సీసీ కెమెరాలు పనిచేయనట్లయితే ముందుగా తెలియజేయాలని చీఫ్ సూపరింటెండెంట్‌కు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు తదితర మౌళిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ఆయా రూట్లలో తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారికి సూచించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, ఓఆర్ఎస్ పాకెట్లతో ఏఎన్ఎంను ఆశా వర్కర్‌ను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఆయా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గ్రూప్ 4 పరీక్షలు సజావుగా నిర్వహించాలని కోరారు. అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్‌లను ఇచ్చే సమయంలో అభ్యర్థులకు బబ్లింగ్ విధానంపై అవగామన కల్పించాలన్నారు. బబ్లింగ్‌లో ఏ మాత్రం పొరపాటు జరిగినా పరిగణలోకి తీసుకోవడం జరగదన్న విషయాన్ని తెలియజేయాలన్నారు. గ్రూప్ 4 పరీక్షకు 15 నిమిషాల ముందు పరీక్ష కేంద్రం గేట్ మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రం మూసిన తర్వాత ఎవరినీ లోపలికి అనుమతించబడదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను పోలీసుల ఆధ్వరనయంలో స్ట్రాంగ్ రూం నుంచి నిబంధనలు పాటిస్తూ తరలించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక లైజనింగ్ ఆఫీసర్ ఉంటారని, ఆకస్మిక తనిఖీల కోసం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అపశ్రుతులు, లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అభ్యర్థులు టీఎస్‌పీఎస్‌సీ నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజనింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్.

## అనుమతి లేకుండా నడుపుతున్న స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి : ప్రణయ్



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**శంషాబాద్ జూన్28,ప్రభాతవార్త :** శంషాబాద్ పట్టణంలోని ఆర్‌బి నగర్‌లో ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్న కంగారో ప్రైవేట్ స్కూల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కెవై ప్రణయ్ డిమాండ్ చేశారు.అనుమతి లేకుండా పాఠశాల నడపడంతో పాటు పాఠశాలలోనే పుస్తకాలు యూనిఫాంలో విక్రయించడం పట్ల ఆయన నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.విద్యారంగాన్ని వ్యాపార రంగంగా మార్చి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్ విక్రయించడాని ఆయన తీవ్రంగా ఖండించారు.కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానూసారంగా ఫీజుల వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నారని ఈ విధానాన్ని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంషాబాద్ నాయకులు ప్రసాద్ చారి,జయ శ్రీ కౌశిక్ తరుణ్,శ్రీ కంఠ,హర్ష, చరణ్, ఐషు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలమర్చుకోవాలి

### -టిడిపి రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేష్



**పరిగి జూన్28,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేష్ బాబు అన్నారు.బుధవారం పరిగి మండల పరిధిలోని రూఫ్‌ఖాన్ పేట్ అనుబంధ గ్రామమైన బాబాపూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం పోచమ్మ దేవాలయం నిర్మాణానికి లక్ష 50 వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నేటి ఒడిదుడుకుల కాలంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాతిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు.ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు చంద్రహాస్,తెలుగుదేశం నేతలు మాణిక్యం,కృష్ణయ్య,ముకుంద వెంకటేష్,నర్సిములు,భాస్కర్ గౌడ్, రూఫ్ ఖాన్ పేట్ సర్పంచ్ నరసింహ,ఉప సర్పంచ్ కాకి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ శ్యాంసుందర్,ఎస్ఎంసి చైర్మన్ కొట్ల శేఖర్,మాజీ ఎస్ఎంసి చైర్మన్లు కాకి శంకరయ్య,సొండెపూర్ మల్లేశం,వార్డు సభ్యులు అనంతయ్య,కొనెరు ఆశన్న,సీనియర్ నాయకులు అనంతయ్య,ఖరీం వెంకటయ్య, నర్సిములు, సుధాకర్,మల్లేష్,మెగి ఆంజనేయులు,కొంకలి ఆంజనేయులు ,దామోదర్,జానర్ధన్, సుధాకర్,రహిమ్,శ్రీను, రఘు, అజీస్, బ్రహ్మం,కిష్టయ్య, రామచంద్రయ్య, మంగలి మల్లేశం,కాకి ఆంజనేయులు,బొయిని మల్లేశం, ఉస్మాన్, పాల్గొన్నారు.

## మహనీయుడు పీవీ నరసింహారావును మరిచిన నేతలు

- పీవీ నరసింహారావు జయంతిని జరపలేకపోయిన నాయకులు, అధికారులు
- కనీసం ఆయన చిత్రపటానికైనా దండలు వేయలేని పరిస్థితి
- షాద్‌నగర్‌లో అధికార, ప్రతిపక్షాల నాయకుల తీరుపై విమర్శలు

**షాద్‌నగర్, జూన్ 28, (ప్రభాతవార్త) :** భారత దేశ ప్రధానిగా పదవీని చేపట్టిన తొలి తెలుగు తేజం... ఆర్థిక సంస్కరణలకు అద్యుడిగా... దేశ ప్రగతికి బాటలు వేసిన దార్శనికుడిగా విశేష సేవలు అందించిన పీవీ నరసింహారావు జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ఘనంగా నిర్వహించిస్తే షాద్‌నగర్‌లో మాత్రం అందుకు బిన్నంగా అధికార, ప్రతిపక్షాల నాయకులు వ్యవహరించారు. కనీసం ఒకరు అంటే ఒకరూ కూడా పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించలేకపోయారు. తెలంగాణ ప్రాంతానికే వన్నె తెచ్చిన మహానేతగా ఘన కీర్తిని గడించిన ఆయనకు కనీసం అధికారులైన తమ తమ పరిధిలో పీవీ జయంతిని నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాపోతున్నారు. మహానుభావులను స్మరించుకోవడం మన విధి... వారు అందించిన సేవలను నలుగురికి తెలిసేలా చేయడం మన బాధ్యత... అలాంటి నాయకుడిని మరిచిపోతే ఏలా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహా రావు జయంతిని అటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాని, ఆయన కుమార్తెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన ఇటూ అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు కానీ షాద్‌నగర్‌లో పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించకపోవడం శోచనీయం. ఇకనైనా భవిష్యత్ తరాలకు మహానీయుల గొప్పతనం తెలిసేలా వర్ధంతి, జయంతి వేడుకలను నిర్వహించాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దోమ మండలంలో పర్మినెంట్ డీలర్లను నియమించాలి

### -మండల సభలో జడ్పీటిసి నాగిరెడ్డి

**దోమ.జూన్ 28.ప్రభాతవాత్త :**
దోమ మండలంలో ఉన్న అంగన్వాడి పోస్టులను వెంటనే నియమించాలని దోమ మండల జెడ్పిటిసి నాగిరెడ్డి అన్నారు.బుధవారం నాడు దోమ మండల పరిషత్ కార్యాలయములో యంపిపి అనుసూయ అద్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 5 రేషన్‌డీలర్ షాపులు ఇంచార్జిలుగా ఉన్నారని వారి స్తానంలో పర్మిట్ డీలర్ నియమించుటకు పైఅదికారులకు సందేశం అందించాలని డిప్యూటి తాహసిల్దార్ విజయేందర్ కు తెలియజేశారు.బోంపల్లి గ్రామములో అంగన్‌వాడి కేంద్రములో అంగన్‌వాడి కార్యకర్త ను కొత్తగా నియమించాలని మండల సభలో,జిల్లా స్తాయి అదికారులకు తెలిపిన ఇప్పటి వరకు కార్యకర్తను నియమించడము లేదని సమావేశంలో ఆరోపించారు.ఈ విషయంపై సిడిపివోను సందర్శించిన పలితం లేదని సమావేశాలకు ఎందుకు వస్తున్నారని సూపర్‌వైజర్ పద్మపై మండిపడ్డారు.బొంపల్లిలో అంగన్‌వాడి కార్యకర్తను నియమించకపోతే గ్రామస్తులతో దర్నా చేస్తామని హెచ్చరించారు. మిషన్‌భగీరథ నల్లాల ద్వారా అందించే మంచినీరు పోతిరెడ్డిపల్లి,మైలారం తాండాలలో ఇప్పటి వరకు రావడం లేదని యంపిపి అనుసూయ తెలిపారు.వెంటనే మిషన్‌భగీరథ నీరు అందించుటకు అదికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.దోమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గి పోతుందని టిసిలు ఇవ్వరాదని యంయివో హరిశ్చందర్‌కు తెలిపారు.మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి మండల పరిషత్ అదికారులు అన్ని శాఖల అదికారులకు,సర్పంచులకు,యంపిటిసిలకు పత్రిక విలేఖరులకు సమాచారం అందించాలని తెలిపారు.మండల సమావేశానికి హజరుకాని విద్యుత్‌శాఖ,ఇరిగేషన్ అదికారులకు నోటిసులు అందించి పై అదికారులకు నివేదిక తయారు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు,యంపిటిసిలు,వివిద శాకల అదికారులు పాల్గోన్నారు.



మండల సమావేశంలో బొంపల్లి సర్పంచ్ సురేష్

## పోడు భూముల సమస్య పరిష్కరించాలని ఆర్డీఓకు వినతి



వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన పోడు రైతులు, బీఆర్ఎస్ నాయకులు

**వికారాబాద్,జూన్ 28, ప్రభాతవార్త:**
ధారూరు మండల పరిధిలోని పులిచింతల మదుగు తాండ, శేరిగడ్డ తాండ గ్రామాల పరిధిలోని పోడు భూముల సమస్య పరిష్కరించాలని బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత రైతులు, బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులకు సూచించినప్పటికీ, అటవీశాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సంబంధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు తగు విచారణ చేసి పోడు భూముల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఈడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, ధారూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ హ ఎమంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వడ్ల నందు, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుల్లపల్లి రమేష్‌కుమార్, నాయకులు భూమొల్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పివి నర్సింహా రావుకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



తూంకుంటలో మాజీ ప్రధాని పివి నర్సింహ్మారావుకు జయంతి సందర్భంగ నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, జూన్ 28, ప్రభాతవార్త**
మాజీ ప్రధాని దివంగత పివి నర్సింహ్మారావు 102వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో భారత మాజీ ప్రధాని దివంగత పివి నర్సింహ్మారావు 102వ జయంతి సందర్భంగ పలువురు నాయకులు నివాళులు అర్పించారు. తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పివి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పివి నర్సింహ్మారావు సేవలను పలువురు నాయకులు స్మరించారు. తెలంగాణ బిడ్డగ రాష్ట్ర,జాతీయ స్థాయిలో పలు ఉన్నత పదవుల్లో పనిచేసి తెలుగు ప్రజలకు గుర్తింపును తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఎస్.హరి వర్ధన్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఆర్.పూజభరత్‌సింగ్, పలువురు నియోజకవర్గ, మున్సిపాల్టీ, మండల కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న వైస్ ఎంపిపి

**బొంరాస్‌పేట్,జూన్28,ప్రభాతవార్త ః**
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని వైస్‌ఎంపిపి శ్రావణ్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో తమ గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.బుధవారం నాడు 11వ వార్డులో 3లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులకు ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తాలుక సేవలాల్ అధ్యక్షులు దేశ్యానాయక్,డైరెక్టర్ లచ్చప్ప,కోఅప్షన్ ఖాజా మైనోద్దీన్,సుభాష్‌రావు,అద్వకేట్ సంతోష్‌కుమార్,కార్యదర్శి వెంకటయ్య, ఎప్ ఎస్ సలామ్,వార్డు సభ్యులు సావిత్రి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి కండక్టర్ మృతి

**తాండూరు, జూన్ 28, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్టీసి డిపోలో పనిచేస్తున్న కండక్టర్ కె.లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తాండూరు ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న లక్ష్మణ్ డ్యూటీలో భాగంగా ఈ నెల 22న ట్రెయినింగ్ నిమిత్తం హైదరాబాద్‌లోని హాకీం ట్రెనింగ్ కాలేజీ సమీపంలో బస్సు దిగి రోడ్డు దాటుతున్న సమయంలో బైక్ ఢీకొట్టడంతో తీగ్రాయాలయ్యాయయి. దీంతో లక్ష్మణ్‌ను నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందాడు. కండక్టర్ లక్ష్మణ్ మృతి చెందడం పట్ల తాండూరు డిపోలోని అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.